# కర్నూలు । నంద్యాల వార్త

6 జనవరి , 2025 సోమవారం పేజీలు 4


## భక్తులతో మల్లన్న క్షేత్రం.. కిటకిటా..!




**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి05, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసి భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటూ సయనా ఏర్పాట్లపై భక్తులతో ముఖాముఖి సంబాషించారు.

## పూరిగుడిసెలు.. దగ్ధం..

**- రూ.4 లక్షల అస్తినష్టం**

**పాములపాడు, జనవరి 5, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని లింగాల గ్రామంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ ద్వారా నాలుగు పూరి గుడిసెలు దగ్ధం అయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికిచెందిన మాదిగ నాగన్న అతని కుమారులు స్వాములు, నాగేష్, చిన్నస్వామన్నలకు చెందిన నాలుగు పూరిగుడెసెలు వరుసగా ఉన్నాయి. కోతులు విద్యుత్‌తీగలపై తిరగడంతో వైర్లు ఒకదానికోకటి తాకి నిప్పులు నాగన్న ఇంటిపై పడ్డాయి. దీంతో గుడిసె అంటుకొని మంటలు చెలరేగాయి. వెనువెంటనే పక్కనున్న మిగతా గుడిసెలకు మంటలు వ్యాపించాయి. దీంతో పూరిగుడిసెల్లో వున్న నిత్యావసర వస్తువులు, కొంతమొత్తం నగదు పూర్తిగా అగ్నికి అహుతి అయ్యాయి. గ్రామస్థులు మంటలు అరేృందుకు ప్రయత్నించి అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సుమారు రూ.4 లక్షల మేర ఆస్తినష్టం సంభవించిందని కట్టుబట్టలు మినహా ఏమి మిగలలేదని బాధితులు వాపోయారు. ప్రభుత్వం ఆర్థికసాయం అందించి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు.



## వికలాంగుల పెన్షన్ల ఏరివేతకు.. రంగం సిద్ధం..?

- నేటి నుంచి ఆరోగ్య పింఛన్ల తనిఖీలు..
- ఇంటింటికి వెళ్లి వైద్య బృందం పరిశీలన..
- ఆందోళన చెందుతున్న దివ్యాంగులు..



"వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధుల బాధితులకు ప్రభుత్వాలు అందిస్తున్న ఆరోగ్య పెన్షన్లుకు సంబంధించి అనర్హత పెన్షన్లు ఏరివేతకు రంగంసిద్ధమయింది.. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.. సాధ్యమైనంత మేరకు త్వరగా పెన్షన్లు వెరిఫికేషన్‌లు పూర్తి అవ్వాలనిప్రభుత్వం కసరత్తు చేస్తోంది..ఇందులో భాగంగానే ఆయా జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది..జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికారుల పని విభజన చేస్తూ మార్గదర్శకాలు విడుదలయ్యాయి.. దీంతో ఆరోగ్య పరీక్షలు ద్వారా పెన్షన్లు పొందుతున్నవికలాంగుల ఇంటింటికి వెళ్లి వైద్య బృందం పరిశీలన చేపట్టనున్నారు.. ఇందు కోసం సదరం క్యాంప్ సర్టిఫికెట్లను తాత్కాలికంగా నిలిపి వేసారు.ఈ నేపథ్యంలో వికలాంగత్వంతో పెన్షన్లు పొందుతున్న దివ్యాంగులు ఆందోళన చెందుతున్నారు"..

కోసిగి, జనవరి 5, ప్రభాతవార్త

**సర్టిఫికెట్ల జారీ నిలిపివేత:** కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెన్షను పెంపు చేసింది.. అందులోనూ దీర్ఘకాలిక వ్యాధులు, వికలాంగుల పెన్షన్లను భారీగా పెంచింది.నెలకు రూ. 3వేలున్న వికలాంగుల పెన్షన్‌ను రూ.6వేలకు పెంచింది.. అలాగే దీర్ఘకాలిక వ్యాధుల పెన్షన్ కూడా రూ.10వేల నుంచి రూ.15వేలకు పెంచింది.. భారీగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ఆయా కేటగిరిల్లో అనర్హత పెన్షన్ల ఏరివేతకు రంగం సిద్ధం చేసింది.. వికలాంగధృవీకరణ పత్రాల తనిఖీల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు కొత్త వికలాంగ సర్టిఫికెట్ల జారీని నిలిపివేయాలని నిర్ణయించింది.. అందులో భాగంగానే జనవరి ఒకటి నుంచి సదరం క్యాంపులు, సదరం సర్టిఫికెట్లు పంపిణిని తాత్కాలికంగా నిలిపివేసింది..నకలీ వికలాంగ ధృవీకరణ పత్రాలతో అక్రమంగా పింఛను పొందుతున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు వచ్చే సంవత్సరం ఏప్రిల్, మే వరకు కొనసాగనున్న నేపథ్యంలో కొత్త వారికి వైకల్య ధ్రువపత్రాల జారీని ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది.. వైకల్యంధ్రువపత్రాల జారీలో అక్రమాలకు పాల్పడిన వైద్యులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది..ముఖ్యంగా పలు చోట్ల అనర్హులు వికలాంగ పింఛన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు రావడంతో కొన్ని ప్రాంతాల్లో అనర్హుల పింఛన్లను గుర్తించారు.దీంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం(సెర్ప్) ముఖ్య కార్యనిర్వహణాధికారి నివేధించిన ప్రతిపాదనను నిశితంగా పరిశీలించిన తరువాతఆరోగ్యం(దీర్ఘకాలిక వ్యాధులు), వికలాంగుల పెన్షన్‌ల వెరిఫికేషన(ధృవీకరణ), రీ-అసెస్‌మెంట్ (పున: మూల్యాం కనం) కోసం ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసినట్లు తెలుస్తోంది.. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల కేటగిరిల ప్రకారం..

**ఆరోగ్య పెన్షన్లు:**

1.పక్షవాతం(పెరాలసిస్) వ్యక్తిని చక్రాల కుర్చీ లేదా మంచానికి పరిమితం..
2.తీవ్రమైన కండరాల బలహీనత కేసులు, ప్రమాద బాధితులు..
3.మల్టీడీఫార్మిటీ లెప్రసీ(దీర్ఘకాలంగా ఉంటున్న కుష్టువ్యాది)..

**వికలాంగ పెన్షన్లు:**

1.లోకోమోటర్ లేదా ఆర్థో పెడిక్ హ్యాండీక్యాప్డ్(ఎముకల వికలాంగత్వం)..
2.దృష్టి లోపం (కంటిలో శుక్లాలు)చూపు మందగించడం..
3.వినికిడి లోపం చెవిటితనం..
4.మెంటల్ రిటార్డేషన్..తలతిక్కతనం, ఒంటిపై స్పృహ లేకపోవడం..
5,మానసిక అనారోగ్యం(మతిస్థిమితం లేకపోవడం)..
6,మల్టీపుల్ డిజిబులిటీ..

**సెర్ప్ పర్యవేక్షణలో వెరిఫికేషన్:** పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను సెర్ప్ పర్యవేక్షిస్తుంది.. వివిధ విభాగాల మధ్య సమన్వయం చేస్తుంది.. మొత్తం వెరిఫికేషన్ ప్రక్రియ రోల్ అవుట్, డిజిటల్ అప్లికేషన్‌లపై అవసరమైన సిబ్బందికి శిక్షణ ఇస్తుంది.. దీనివల్ల వెరిఫికేషన్ లేదా రీ అసెస్‌మెంట్ పురోగతిని పర్యవేక్షిస్తుంది..


• వివరాలు 2లో


## 15 ఏళ్లు పనిచేసినా .. గుర్తింపులేకనే జనసేనాలో చేరా..!

**- సంధ్యా విక్రమ్ కుమార్**

**- గ్రామ గ్రామాన జనసేన జెండాలెగరేస్తా ..!**

**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త ః** గత 15 ఏళ్లు నుంచి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసినా గుర్తించక పోవడంతోనే తాను నేడు జనసేన పార్టీలో చేరానని సంధ్యావిక్రమ్ కుమార్ ప్రకటించారు. ఆదివారం ఆయన జిల్లా జనసేన అధ్యక్షుడు చింతా సురేష్ సమక్షంలో జనసేన పార్టీ కండువాకప్పుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సంధ్యా విక్రమ్ కుమార్ ప్రసంగించారు. కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీకి తాను చేసిన సేవలు పార్టీ గుర్తించక పోయిందన్నారు. అందుకే అలాంటి పార్టీలో తాను ఇమ్మడలేక నేడు, జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, నాయకత్వం నచ్చడం వల్లే జనసేన పార్టీలో చేరానన్నారు. ఇక నుంచి జనసేన సైనికుడిగా పనిచేసి పార్టీని నలుదిక్కులా మారు మ్రోగేలా చేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామ గ్రామాన జనసేన జెండాలను ఎగుర వేస్తానన్నారు.

**గూడూరులో రెప రెపల్లాడిన జనసేన జెండాలు ః** వైసీపీ నుంచి జనసేన పార్టీలో సంధ్యా విక్రమ్ కుమార్ ఎంతో ఆర్భాటంగా చేరారు. గూడూరు పట్టణంలోని అన్ని రహదారులన్నీ జనసైనికులతో నిండి పోయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు శాసన సభ్యులు అరవత్ శ్రీధ్దర్, స్థానిక నాయకులు డెవిడ్, లక్ష్మన్న, అశోక్, శరత్, అబి, జయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ సెంటర్లకు.. నాసిరకం కందిపప్పు సరఫరా..!

- గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు లోపిస్తున్న..పౌష్టికాహారం
- మండలంలో పుచ్చు పురుగుపట్టి పౌడర్‌గా మారిన పప్పు సరఫరా
- రెండేళ్లకొకసారి టెండర్లు
- తుంగలో తొక్కుతున్న నిబంధనలు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో లోపిస్తున్న పౌష్టికాహారం

పేద, మధ్య తరగతి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించా లనే ఉద్దేశ్యంతో అత్యధికంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించి మతా శిశు మరణాలు తగ్గించి తల్లి పిల్లల క్షేమం కోసం, పిల్లల ఎదుగుదల కోసం పాటుపడుతుంది. కాగా ప్రభుత్వాల ఆశ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా నిరాశగా మారుతోంది.

**ఆలూరు రూరల్, జనవరి5, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలోని అంగన్ వాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్న కందిపప్పు నాణ్యత లేకుండా నాసిరకమైన పుచ్చు, పురుగు పట్టి పౌడర్‌గా మారిన కందిపప్పును కాంట్రాక్టర్ అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఆలూరు రూరల్ ప్రాంతంలో 51 అంగన్ వాడీ సెంటర్లు ఉండగా బాలింతలు, చిన్నారులకు ఒక పూట పౌష్టి కాహారం అందించాలని 3 ఏళ్ల నుండి 5 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్‌లో అన్నంతోపాటు కందిపప్పు, ఆకుకూరలతో తయారుచేసిన పౌష్టికాహారం అందించాలి. కాని కాంట్రాక్టర్ సరఫరా చేసే పప్పు నాసిరకమైన పప్పుతో బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు వండిపెట్టడంతో పౌష్టికాహారం లోపించి అనారోగ్యంబారిన పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మరికొందరు అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు భోజనం తినిపించకుండా పిల్లలను తమ ఇంటికి తీసుకువెళ్లి తినిపిస్తున్నారు. మహిళలు గర్భం దాల్చిన మూడు నెలల నుండి బిడ్డ ప్రసవించిన మూడు నెలల వరకు పౌష్టికాహారం ఒక పూట అందించాలి కాని వండిన పప్పు, ఆహార పదార్థాన్ని ఎవరు తినడంలేదని ఆరోపణలు ఉన్నాయి. మాతా శిశు మరణాలకు అడ్డుకట్ట వేయాలనాృ ప్రభుత్వాల లక్ష్యాలకు దీంతో నీరుగారుతోంది. రెండేళ్లకొకసారి నాణ్యమైన పప్పుధాన్యాలకు టెండర్లు పిలవాల్సి ఉండగా అట్టి నిబంధనలను తుంగలోతొక్కి అదే కాంట్రాక్టర్ రెన్యూవల్ చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్న నాసిరకం కందిపప్పు పై విచారణ జరిపి నాణ్యమైన కందిపప్పును అంగన్‌వాడీ సెంటర్లకు అందించి గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఆలూరు మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**నాసిరకం కందిపప్పు వల్ల తినడంలేదు - విశాలాక్షి :** బాలింత అయిన నేను అంగన్‌వాడీ సెంటర్‌లో అందిస్తున్న పౌష్టికాహారం తీసుకుంటానని అయితే గత రెండు రోజుల క్రితం అంగన్‌వాడీ సెంటర్‌లో నాసిరకం కందిపప్పు రావడంతో అంగన్‌వాడీ టీచర్ కందిపప్పును బయట కొనుగోలుచేసి మాకు పప్పు తయారు చేయించి వడ్డించిందని ఆమె తెలిపారు.

## వణికిస్తున్న..చలి..!

- మరింత పెరిగే అవకాశం అంటున్న వాతావరణ శాఖ
- ఈశాన్యం నుంచి వస్తున్న చలిగాలులే కారణం
- సీజనల్ వ్యాధులతో జాగ్రత్త అంటున్నా నిపుణులు



తెలుగు రాష్ట్రాల ప్రజలను చలి పులి వణికిస్తోంది. రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులతో పాటు శ్వాసకోశ సమస్యల బారిన పడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణలోని ఆదిలాబాద్, రంగారెడ్డి.. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే రోజుల్లో చలితీవ్రత మరింత అధికమయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

**కర్నూలు, జనవరి 05, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లోని ఏజెన్సీ ప్రాంతాల్లో చలి చుక్కలు చూపిస్తోంది. పలు ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చింతపల్లిలో 8.2 డిగ్రీల, పాడేరులో 12 డిగ్రీలు, మినుములూరులో 10.1 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. మన్యంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు పొగమంచు కమ్మేస్తోంది. దీంతో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావడం లేదు. ఈ పొగ మంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం కూడా ఉంది. తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. కుమురం భీం జిల్లా సిర్పూరులో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఈశాన్య, తూర్పు భారత ప్రాంతాల నుంచి గాలులు తెలంగాణలోకి ప్రవేశిస్తుండటంతో చలితీవ్రత పెరుగుతుందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. ఈ చలి కారణంగా ఉదయాన్నే ప్రయాణాలు చేయాలనుకునేవారు వాయిదా వేసుకుంటున్నారు.

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. దీని ప్రభావంతో భారతదేశంలో కూడా వాతావరణం క్రమేపీ మారుతోంది. ముఖ్యంగా ఉత్తరం నుంచి ఎక్కువగా గాలులు వీస్తున్న నేపథ్యం ఉంది. ఉత్తర భారతదేశం అలాగే ఉత్తర దిశకు సంబంధించి చూస్తే అన్ని ప్రాంతాల్లో కూడా చలి ఎక్కువ అయ్యే అవకాశం కన్పిస్తుంది. రానున్న రెండు నెలలు చలి తీవ్రత మరింత పెరుగుతుందని జాగ్రత్తగా ఉండాలని విశాఖ వాతావరణ శాఖ, మెట్రోలజిస్ట్ ప్రొఫెసర్ రామకృష్ణ హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శీతాకాలంలో ఉత్తర భారతం నుంచి దక్షిణానికి ఎక్కువగా చల్లటి గాలులు వీస్తుంటాయి. వాటి వల్ల తెలుగు రాష్ట్రాలలో చలి పెరుగుతుంది. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు అయినా తెలుగు రాష్ట్రాల్లో కరీంనగర్ అలాగే ఆదిలాబాద్ జిల్లాల్లో ఎక్కువగా చలి పెరుగుతోంది. ఇటు ఏపిలో విశాఖ, శ్రీకాకుళం అటుపక్క ఈస్ట్ గోదావరి అలాగే కొన్ని ఏజెన్సీ ఏరియాలలో చలి తీవ్రత పెరుగుతుందని భావిస్తున్నారు. ఆంధ్ర కాశ్మీర్ గా చెప్పుకునే లంబసింగి పాడేరు అరకు ప్రాంతాల్లో ఎక్కువగా చలి తీవ్రత పెరుగుతుందని అంచనా వేశారు. ఇప్పటికే ఏజెన్సీలో దాదాపుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ప్రస్తుతానికైతే మైనస్ డిగ్రీలు నమోదు అవ్వట్లేదు కానీ ఆ పరిస్థితి కూడా ఉంటుందని సీనియర్ సైంటిస్ట్ ప్రొఫెసర్, మెట్రోలజిస్ట్.. ప్రొఫెసర్ రామకృష్ణ వివరిస్తున్నారు. గతేడాది నవంబర్ 10 నుంచి 30 తేదీల్లో 1313.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవ్వగా.. ఈ సారి మరో 5 డిగ్రీలు తగ్గిపోయాయి. గురువారం అరకు లోయలో 9.1, డుంబ్రిగూడలో 8.6, జి.మాడుగుల, జీకే వీధిలో 8.7, హుకుంపేటలో 8.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్టు స్థానిక గణాంకాల నుండి తెలుస్తోంది. జనవరి నెల అంతా కూడా వాతావరణం ఇలాగే ఉంటుందని చలి తీవ్రత మరింత ఎక్కువవుతుందని ప్రొఫెసర్ వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల నుండి.. మైనస్ డిగ్రీలలో ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉన్నందున పర్యాటకులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



## పోలీసులు పట్టుకున్న మద్యంపై మూడు రోజులైనా .. నమోదు కాని కేసు..!

- సీ.సీ పుటేజ్‌పై ధర్యాప్తు లేదు..!
- మూగబోయిన ఫోన్లు ..!!
- నిందుతునిపై చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ వివరణ..

కూటమి ప్రభుత్వం బెల్టు షాపుల విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తున్నా.. ఆచరణలో వాటిని పూర్తి స్థాయిలో స్థానిక పోలీసులు,ఎక్సైజ్ పోలీసులు నిర్మూలించడంలో ఘోరంగా విఫలమవుతున్నారన్న విమర్శలు సర్వత్రా గుప్పమంటున్నాయి. బెల్టు షాపులల్లో విక్రయించే అక్రమ మద్యం నిల్వలపై అడపదడపగా చేసే దాడుల వల్ల దొరికే మద్యంతో పాటు అక్రమ ఇసుక రవాణాపై పట్టుబడిన కేసుల సమాచారాలను మిడియా ముందుంచక పోవడం గమనార్హం.

**కోడుమూరు, జనవరి 5, ప్రభాతవార్త ః** ఇటీవల పట్టణంలో మంత్రి పేరును చెప్పుకునే మద్యం దుకాణం నుంచి దాదాపు 70 మద్యం బ్యాటిల్స్‌ను తీసుకొని కోడుమూరు మండలం పులకుర్తి గ్రామంలో బెల్టు షాపును నిర్వహిస్తున్న వ్యక్తి నుంచి అక్రమ మద్యంను కోడుమూరు సి.ఐ తబ్రేజ్ పట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు విచారణ చేసిన సి.ఐ బెల్టు నిర్వహణకు దుకాణం నుంచి తీసుకువెళ్తున్న మద్యం సీ.సీ పుటేజ్‌లో నమోదు అయిన విషయాన్ని గుర్తించారు. ఆ తరువాత అక్కడ ఉన్న సీ.సీ పుటేజ్‌ను సీజ్ చేసి అక్రమ మద్యం తరలించుకుంటున్న నిందుతుని అదుపులో తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై వెంటనే కేసు నమోదుచేయాలని కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులను ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఈ కేసుపై ఇంత వరకు ఎలాంటి పురోగతి లేక పోవడమే గాక విషయాన్ని బయటకు పొక్కనీయకుండా ఎందుకు దాస్తున్నారనే విషయాలపై కూడా స్థానిక పోలీసులు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఎంతైన ఉంది.

**మూగబోయిన పోలీసుల ఫోన్లు ః** పోలీసుల దాడిలో బయట పడ్డ అక్రమ మద్యం నిల్వలను మూడు రోజులైన మిడియా ముందుంచక పోవడంతో ఈ విషయంపై సమాచారం కోసం ఫోన్ చేస్తే కోడుమూరు సి.ఐ తబ్రేజ్, స్థానిక ఎక్సైజ్ సి.ఐ మంజుల, స్థానిక ఎస్.ఐ ల ఫోన్లు మూగ పోవడం గమనార్హం.

**కోడుమూరు ఎస్.ఐ వివరణ ః** అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ పట్టుబడ్డ నిందుతునిపై చర్యలు తీసుకుంటామని కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులు వివరణ ఇచ్చారు. ఈ విషయాన్ని మిడియా ముందుంచుతామని సమాధానమిచ్చారు.

## హైందవ శంఖారావం సభ విజయ వంతానికి కృషి చేసిన ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన నాయకులు**

**ఆదోనిటౌన్, జనవరి05, ప్రభాతవార్త;** విజయవాడలో హైందవ శంఖారావం ఏర్పాటు కోసం 15 రోజుల నుంచి దగ్గరుండి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఏర్పాట్లను పరిశీలించి, సభ విజయవంతానికి కృషి చేశారు. ఈ మేరకు ఆదోని ప్రాంత ప్రజల తరపున బీజేపీ జిల్లా కార్యదర్శి కె.రమాకాంత్, నాయకులు గర్జి రవికుమార్, చిలక రవి, వాల్మీకి సాయిప్రసాద్, చక్రీధర్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సురేష్, రాజ్‌కుమార్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే సారథ్యంలో ముందుకెళ్తామని చెప్పారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి పరిష్కారమయ్యేలా చూస్తామని చెప్పారు.



# వికలాంగుల పెన్షన్లు ఏరివేతకు.. రంగం సిద్ధం..?

(మొదటి పేజీ తరువాయి ) :

అనంతరం ప్రభుత్వానికి సెర్ప్ నివేధికను సమర్పిస్తుంది.. ఇక ఆరోగ్యశాఖ వెరిఫికేషన్ కోసం డాక్టర్లను అందిస్తుంది.. అందుకు అనుగుణంగా

డాక్టర్లకు శిక్షణ ఇస్తుంది.. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది..

**జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలు:**

పెన్షన్ల వెరిఫికేషన్ కోసం జిల్లాస్థాయిలో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది.. ఈ కమిటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు.. మెంబరుకన్వీనర్‌గా డీఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఉంటారు..అంతేకాక జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజి సూపరింటెండెంట్, జిల్లా మెడికల్ అండ్‌హెల్త్(డిఎంహెచ్‌వో)ఆఫీసర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల కో ఆర్డినేటర్, జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లాపరిషత్ సీఈవో, మున్సిపల్ కమిషనర్సు, పోలీసు శాఖ ప్రతినిధి సభ్యులుగా ఉంటారు..ఇక వెరిఫికేషన్ రెండు రకాలుగా ఉంటుంది.. అందులో ఒకటి వైద్య బృందం ఇంటింటికి వెళ్లి వ్యాధిగ్రస్తులను వెరిఫికేషన్ చేస్తోంది.. రెండోదిఆసుపత్రిలోనే వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని వైద్యాధికారులు తెలుపుతున్నారు..

**ఇంటింటికి వెళ్లి పెన్షన్ ధ్రువీకరణ:**

పక్షవాతం వ్యక్తిని చక్రాల కుర్చీ లేదా మంచానికి పరిమితమైన వ్యక్తి, అలాగే తీవ్రమైన కండరాల బలహీనత కేసులు, ప్రమాద బాధిత పెన్షనర్ల ఇండ్లకు వెళ్లి ప్రతి వారిని వైద్య బృందం వెరిఫికేషన్ చేస్తుంది.. నెలకు రూ.15వేల పెన్షన్ అందుకుంటున్న పెన్షనర్ల ఇంటింటికివెళ్లి వెరిఫికేషన్ చేస్తారు.. ఆర్థోపెడిక్స్, జనరల్ ఫిజిషియన్సు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వీరిని వెరిఫికేషన్ చేస్తారు..

**ఆసుపత్రులల్లో వెరిఫికేషన్:**

రూ.6వేలు పెన్షన్ అందుకుంటున్న దివ్యాంగుల పెన్షనర్లకు వైద్య బృందం వెరిఫికేషన్‌ను పిహెచ్‌సిలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాంతీయ,జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల్లో ఈ వెరిఫికేషన్ నిర్వహిస్తారు.. లోకోమోటర్ లేదా ఆర్థోపెడిక్‌హ్యాండీక్యాప్డ్, దృష్టి లోపం, వినికిడి లోపం, మెంటల్ రిటార్డేషన్, మానసిక అనారోగ్యం, మల్టీపుల్ డిజిబులిటీ పెన్షనర్లను మల్టీడిఫార్మిటీలెప్రసీ ఆర్థోపెడిక్స్, సూపరింటెండెంట్, సీనియర్ మెడికల్ ఆఫీసర్లు వెరిఫికేషన్ చేస్తారు..

**గ్రామస్థాయి అధికారుల సమన్వయం:**

ప్రతి మెడికల్ బృందంలో గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్‌ను కలెక్టర్ జత చేస్తారు.. జిల్లాస్థాయిలోఈ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను జిల్లాస్థాయి సమన్వయ కమిటీ రూపొందిస్తుంది.. మండల, మున్సిపాలిటీ స్థాయిల్లో షెడ్యూల్‌ను ఆయా ప్రాంతఅధికారులే రూపొందిస్తారు.. మెడికల్ బృందంను కూడా జిల్లాస్థాయి సమన్వయ కమిటీనే నియమిస్తుంది.. ఒక మెడికల్ బృందం ప్రతిరోజూ కనీసం 25 మంది పెన్షనర్లను వెరిఫై చేయాల్సి ఉంటుంది..ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు గ్రామ, వార్డు సచివాలయాల వారీగా షెడ్యూల్‌ను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలి..తేదీలవారీ ఆయా పెన్షనర్ల మ్యాపింగ్ జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపీడీవో, మున్సిపల్ కమీషనర్లదే.. పెన్షన్‌ను మొబైల్ అప్లికేషన్ ద్వారా వెరిఫికేషన్ చేస్తారు..వెరిఫికేషన్ అయిన పెన్షన్లలలో 5 శాతం ర్యాండమ్‌గా వెరిఫికేషన్ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఒక బృందంను ఏర్పాటు చేసారు..

**ఆందోళనలో వికలాంగులు:**

రాష్ట్ర ప్రభుత్వం అనర్హత సాకుతో వికలాంగుల పెన్షన్‌లకు మంగళం పాడుతుండడంతో జిల్లాలోని వికలాంగులు ఆందోళన చెందుతున్నారు..తాము అవయవ లోపంతో ధ్రువీకరణ పత్రాలను పొందడం జరిగిందని, అయితే వికలాంగత్వం అలాగే ఉంటుందని వైద్యులు పరీక్షలు చేసితమకు వికలాంగత్వ సర్టిఫికేట్లను ఇచ్చారని తెలిపారు..అయితే అనర్హులైన వికలాంగులు పెన్షన్ పొందుతున్నారనే వంకతో వికలాంగులపెన్షన్‌లను ఏరివేసి తొలగించేందుకు సిద్ధపడడం మంచిది కాదని, తమ జీవితాలను రోడ్ల పాలు చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు..

# హైకోర్టు పరిధిలో వున్నా పట్టించుకోకుండా దేవాలయ నిర్మాణ పనులు

**- వాగ్వావాదం చేస్తున్న మహిళలు**



**చాగలమర్రి, జనవరి 5, ప్రభాతవార్తః** మండలంలోని రాంపల్లె గ్రామంలో దేవాలయ నిర్మాణం శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉందని గ్రామస్థులు అందోళన వ్యక్తం చేస్తునా న్నరు. గ్రామస్థుల వివరాల మేరకు రాంపల్లె గ్రామంలో గత 200 సంవత్సరాలకు పైబడిన అతిపురాతమైన రామాలయం గుడి గ్రామంలో శిథిలావస్థలో ఉండగా గ్రామస్థులందరు చందాలు వసూలుచేసి నూతన దేవాలయాన్ని నిర్మించాలన్న సంకల్పంతో ఆలయ కమిటీని ఏర్పాటుచేసుకున్నారు. గత సంవత్సరం దేవాలయ నిరా ్మణానికి పునాది వేసి కొంత నిర్మాణం చేపట్టారు. ఆ గ్రామానికి చెందిన ఓ నాయకుడు తాను స్వంతంగా ఆలయం నిర్మించాలన్న ఉద్దేశంతో గుడినిర్మాణానికి ఏవరు చందాలు ఇవ్వవద్దు తాను స్వయంగా ఆలయాన్ని నిర్మిస్తానని చెప్పడంతో గ్రామస్థులు వ్యతిరేకిస్తున్నారు. దీంతో ఆలయ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈఆలయంలో పూర్వం నుండి గ్రామకంతంలో ఉండడం వల్ల అందరు కలిసి ఆలయాన్ని నిర్మిస్తే బాగుటుందని ప్రజలు అనుకుంటున్నారు. గ్రామస్తులందరు కలిసి చందాల రూపంలో వచ్చిన డబ్బుతో నిర్మించాలనే ఉద్దేశ్యంతో తాము మంచి కార్యక్రమాన్ని చేపట్టగా ఆ నాయకుడు ఆ నాయకుడు అడ్డుతగలడం శుభం కాదని గ్రామ స్థులు వాగ్వావాదానికి దిగారు. ఈవిషయంపై ఆ నాయకుడు హైకోర్టులో కెవిపి వేయగా దీనికను గుణంగా గ్రామస్థులందరు రిటోపిటిషన్ హైకోర్టులో వేశారు. హైకోర్టులో దావా నడుస్తుండగా తీర్పుకు అనుగుణంగా చేపట్టాల్సిన గుడి నిర్మాణం తీర్పురాకముందు ఆ నాయకుడు నిర్మాణ పనులు చేస్తుండ డంతో గ్రామస్థులు దేవాలయం వద్దకు వ్యతిరేకించారు. గతంలో ఆగ్రామం ప్యాక్షన్ గ్రామం కావడం వల్ల తిరిగి ఏ సమస్య వస్తుందోనని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈగ్రామంపై ప్రత్యేక దృష్టిపెట్టి దేవాలయ కమిటీని ఏర్పాటుచేసి గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మాలమల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,జనవరి 5,ప్రభాతవార్త**



మండల పరిధిలోని దేవరగట్టులో ఎత్తైన కొండల్లో కొలిచే వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు స్వామి వారికి అభిషేకం,అర్చన,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. చిన్నారులు,మహిళలు,భక్తులు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. ఆలయ నిర్వాహకులు విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

# స్వామి వివేకానందుని బోధనలు ప్రపంచానికి ఆదర్శం - బ్రహ్మానందాచారి



**బనగానపల్లె, జనవరి5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలోని స్థానిక రామాలయం నందు జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని విశిష్ఠత, భక్తిభావన పై కృషిచేసిన బాల హనుమంతులు, కె.ఇ.వెంకటసుబ్బయ్య గౌడ్ అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా బ్రహ్మానందాచారి స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బ్రహ్మానందాచారి మాట్లాడుతూ స్వామి వివేకానందుని బోధనలు ప్రపంచానికి ఆదర్శమని, వివేకానందుని విశిష్ఠ, భక్తి భావన గురించి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ భక్త మండలి అధ్యక్షులు కె.ఇ.వెంకటసుబ్బయ్య గౌడ్, బాల హనుమంతు, తిరుమలేష్, రామాంజనేయులు, శ్రీనివాసులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలి..!

**ఆదోని,జనవరి 5,ప్రభాతవార్త**



విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని బాలికల హాస్టల్ విద్యార్థినీలకు సాంస్కృతిక కార్యక్రమాలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పోటాపోటీగా ఆడిన విద్యార్థినీలు చివరికి సీనియర్ విజేతలుగా నిలిచారు. విజేతలకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుని క్రీడల్లో,చదువుల్లో,పోరాటాల్లో భాగస్వాములై దేశ నిర్మాతలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు,శశిధర్,పవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

**- సీపీఎం నాయకులు**



**ఆదోనిలీగల్, జనవరి05, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం నిర్మాణంలో ఉన్న ఆలూరు బైపాస్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు రామాంజనేయులు, వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న, మహానందరెడ్డి, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, గోపాల్ అన్నారు. ఈ మేరకు ఆదివారం నిర్మాణం జరుగుతున్న బైపాస్ రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై నిర్మాణంలో ఉన్న ఆలూరు బైపాస్ రోడ్డు పనులు పూర్తి చేయడంలో అధికారులు, పాలకులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. పనులు జరుగుతున్న సందర్భంలో అధికారుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలన్నారు.

# నేడు ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

**- పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ పాల్‌దినకర్**



**కౌతాళంరూరల్, జనవరి05, ప్రభాతవార ;** మండలకేంద్రమైన కౌతాళంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 0-6 సంవత్సరాల్లోపు చిన్నారులకు ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పాల్ దినకర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ శాఖ, అంగన్‌వాడీ కేంద్రాలు 1 నుంచి 5 వరకు ఉన్న పిల్లలకు ఆధార్ స్పెషల్ డ్రైవ్‌లో ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్నారు. చిన్నారుల యొక్క తల్లిదండ్రులు అందరూ వారివారి పిల్లల పుట్టిన తేదీ సర్టిఫికెట్లతో వెళ్లి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు చైర్మన్ రేసులో మూలే రామేశ్వరరెడ్డి?



**కొలిమిగుండ్ల, జనవరి5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి కోవెలకుంట్ల మార్కెట్ యార్డు చైర్మన్ పదవి దాదాపు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకి వెళితే మూలే రామేశ్వరరెడ్డి గొర్విమానుపల్లె గ్రామ టీడీపీ నాయకుడిగా, పద కొండు సంవత్సరాల నుండి కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2009 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి అనుచరుడిగా ఉండి, 2014 ఎన్నికల్లో టీడీపీలో చేరి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా ఉంటూ పార్టీకి సేవలు అందిస్తున్న మూలే రామేశ్వరరెడ్డికి కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి దక్కునుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ప్రశాంతంగా డీలర్ల రాత పరీక్ష

**పత్తికొండ,జనవరి 5,ప్రభాతవార్త :**

పత్తికొండ డివిజన్ పరిధిలో డీలర్ల రాత పరీక్షలు ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ముగిశాయని ఆర్డీఓ భరత్ నాయక్ తెలిపారు. డివిజన్ స్థాయిలో ఖాళీగా డీలర్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాత పరీక్షలు చేపట్టిందన్నారు.

# 7న జరుగు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



**ఆస్పరి,జనవరి 5,ప్రభాతవార్త**

ఈ నెల 7న కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్లైన అంగన్‌వాడి,ఆశ,మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాల పెంపు విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వీరిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి దేశంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్‌వాడి,ఆశ,మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఏఐటియుసి మండల అధ్యక్షులు చంద్రశేఖర్,సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, బడేసాహెబ్,ఏఐటియుసి మండల నాయకులు రామయ్య,మహానంద తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై హంద్రీనీవా పైప్‌లైన్ లీకేజీ.. పట్టించుకోని అధికారులు..!

**:- వృధాగా పోతున్న నీరు-నిలిచిపోయిన వాహనాలు**



**తుగ్గలి,జనవరి 5,ప్రభాతవార్త :** హంద్రీనీవా పైప్‌లైన్ లీకేజీ కావడంతో రహదారిపై నీరు ఉబికి బయటకు వస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో నీరు వృధాగా పోతుంది. మండల పరిధిలోని రామలింగయ్య పల్లి క్రాస్‌రోడ్డు సమీపాన రామలింగయ్యపల్లె క్రాస్ రోడ్డు నుండి శభాష్‌పురం గ్రామాల మధ్య రోడ్డుపై హంద్రీనీవా పైప్‌లైన్ లీకేజీ కావడంతో పైప్‌లైన్‌లోని నీరు ఉబికి బయటకు వస్తుండడంతో రోడ్డు మధ్యలో పెద్దగుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని స్థానిక టిడిపి నాయకుడు గుడిసె గుప్పరాళ్ల సోమశేఖర్‌గౌడ్ అన్నారు. నిత్యం వందలాది వాహనాల రకపోకలతో రద్దీగా ఉండే రహదారిపై హంద్రీనీవా లైప్‌లైన్ లీకేజీ కావడంతో అక్కడ ఏర్పడిన గుంతలో నీరు చేరడంతో అటువైపు వెళుతున్న వాహనాలు ఇరుక్కుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయాందోళనకు గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీకి మరమత్తులు చేపట్టి ప్రయాణికులు,ప్రజలకు ప్రమాదాలను అరికట్టాలని ఆయన కోరుతున్నారు.

# వెలుగోడులో రికార్డుస్థాయిలో తెదేపా సభ్యత్వ నమోదు

**- టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్**



**వెలుగోడు, జనవరి 5, ప్రభాతవార్తః** వెలుగోడులో రికార్డుస్థాయిలో 5800లకు పైగా సభ్యత్వ నమోదు చేసినట్లు పట్టణ అధ్యక్షుడు ఖలీల్ అన్నారు. ఈసందర్భంగా శంకర్‌రెడ్డి, ఖలీల్‌లు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు ముల్లా వీధిలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకోసం స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు యోగేష్ గౌడ్, నాగరాజు నాయక్, మస్తాన్, రమణ, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమీషనర్

**నందికొట్కూరు,జనవరి 5,ప్రభాతవార్త:**



పట్టణంలో శానిటేషన్‌లో భాగంగా ఆదివారం పలువీధులలో జరుగుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతు పట్టణంలో ఎక్కడ కూడా శానిటేషన్‌పై ఫిర్యాదులు రాకూడదని, ఎవరి పరిధిలో వారు పనులు భాధ్యతాయుతంగా చేయాలని సచివాలయం శానిటేషన్ సెక్రటరీలకు, మేస్త్రీలకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం సమ్మర్ స్టోరేజ్ నీటిని. పైపులైన్లను పరిశీలించారు.

# టీజీపి కట్ట బలోపేతం పనులు



**రుద్రవరం, జనవరి 5, ప్రభాతవార్తః** మండల పరిధిలోని కోటకొండ గ్రామ సమీపంలో తెలుగుగంగ కాల్వ ప్రధాన కట్టపై అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో కట్ట శుభ్రంగా మారి రైతుల రాకపోకలకు అనువుగా మారింది. నిన్నటి వరకు కాల్వ కట్టకు ఇరువైపుల పిచ్చిమొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగి దారంతా మూసుకుపోయి వుండేది. అలాగే కట్టపై పెద్ద పెద్ద వాహనాలు తిరుగుతుండడంతో దారిగుంతలు గుంతలుగా ఏర్పడి రైతుల వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది గతంలో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ప్రధాన కాల్వ కట్టపై మెటల్‌రోడ్డు పనులు చేపట్టారు. వాటికి సంబందించి మహానంది నుండి గాజులపల్లె రైల్వేస్టేషన్ వరకు పనులు పూర్తిచేసి నిలిపివేశారు. ప్రస్తుతం శిరివెళ్ల, రుద్రవరం మండలాల వైపు కట్టపై పనులుచేపట్టారు. ఇందులో భాగంగా ఎక్స్‌కవేటర్‌తో కాల్వ కట్టకు ఇరువైపులా ఉన్న చెట్లను ముళ్ళ పొదలను తొలగించారు. అలాగే మట్టిని తవ్వి గుంతలను చదును చేశారు. దీంతో కట్టబలోపేతం అవుతుందని అధికారులు తెలిపారు.

# వాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ శుద్ధి



**రుద్రవరం, జనవరి 5, ప్రభాతవార్తః** మండల కేంద్రానికి సమీపంలో వెలసిన వాసాపుర వెంకటేశ్వర ఆలయాన్ని వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆలయాన్ని కమిటీ నిరా ్వహకుల పర్యవేక్షణలో శుద్ధిచేశారు. గత ఏడాది వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఈఏడాదికూడ వచ్చే దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు ఆలయ నిర్వాహకులు సౌకర్యాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని శుద్ధిచేయడం జరిగిందని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయాలైన టిడిపి సీనియర్ కార్యకర్తను పరామార్శ

**: కుటుంబానికి భరోసా కల్పించిన మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి**

**రూ.5వేలు నగదు ఆర్థిక సహాయం**

**ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం అందిస్తాం**



**ఆత్మకూరు,జనవరి05, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయాలైన టిడిపి సీనియర్ మైనార్టీ కార్యకర్త చెవిటి ముర్తుజాకు టిడిపి పార్టీ అన్ని విదాలుగా అండగా నిలుస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయాలై అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న టిడిపి మైనార్టీ సీనియర్ కార్యకర్తను పరామార్శించి రూ.5వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో మరింత ఆర్థిక సహాయం అందించే విదంగా చొరవ తీసుకుంటామని తెలియజేశారు. పార్టీ కోసం గ్రామంలో 45 సంవత్సరాలుగా సేవలు అందించిన ఘనత చెవిటి ముర్తుజాకు దక్కిందని వివరించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స నిమిత్తం ఇంటి దగ్గర ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తమ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి కార్యకర్తలకు అండగా నిలిచే విదంగా ముందుంటామని వివరించారు. త్వరలోనే ఈ విషయాని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెళ్లి ముర్తుజా కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సహాయం అందించే విదంగా చొరవ తీసుకుంటామని వివరించారు. వీరి వెంటా టిడిపి గ్రామ నాయకులు శ్రీరామ్‌రెడ్డి(చిన్న), లింగస్వామి, అలిబాష, రాంప్రసాద్‌రెడ్డి, మాలిక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తరలివెళ్లిన హైందవ శంఖారావ సభకు చాగలమర్రి హిందూధర్మ కార్యకర్తలు



**చాగలమర్రి, జనవరి 5, ప్రభాతవార్తః** విజయవాడలో జరుగుతున్న హైందవ శంఖారావ సభకు చాగలమర్రి గ్రామం నుండి 200 మందికి పైగా హిందు ధర్మ కార్యకర్తలు స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానం నుండి జైశ్రీరాం ఆధ్వర్యంలో తరలివెళ్లారు. సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు శివశంకర్ మాట్లాడుతూ హైందవశంఖారావం అంటే హిందువుల ఐక్యత అని దేవాలయాల పరిరక్షణ కోసం అన్నారు. చల్లా నాగరాజు మాట్లాడుతూ విజయవాడలో జరుగుతున్న హైందవశంఖారావం సభ ఆంధ్రప్రదేశ్‌లో కనివిని ఏరగని రితీలోఎన్నడు లేనివిధంగా 10 లక్షల మంది హిందువులు సభకు చేరుకుని 175 మంది పీఠాధిపతులతో సభ ప్రారంభం అయిందన్నారు. సభ ప్రాంగణంలో ఏవ్వరికి ఇబ్బంది లేకుండా భోజన వసతి ఏర్పాట్లు చేశారని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. తరలివెళ్లినవారిలో సమరసత ఫౌండేషన్ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, రాష్ట్రస్వయం సేవక్ సంఘ్ సభ్యులు ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన పైపులు అందించడమే సుప్రీం కంపెనీ ప్రధాన ధ్యేయం



**బనగానపల్లె, జనవరి5, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతు సోదరుల అభివృద్ధికై నాణ్యమైన పైపులను అందించాలనే ఉద్దేశ్యంతోనే భారతదేశంలోనే సుప్రీం పైపుల కంపెనీ 1956లో ఏర్పాటు చేసిందని ఆ కంపెనీ సేల్స్ మేనేజర్ నరసింహా పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని కంకర గుర్రెడ్డి డిగ్రీ కళాశాల నందు ఆదివారం పైపుల బెడదల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్లంబర్ మరియు మోటర్ మెకానిక్‌ల సమావేశం నిర్వహించారు. ప్రముఖ దిగ్గజ మోటర్ల కంపెనీ అయిన ఆక్వా గ్రూప్ టెక్స్‌మో మోటర్ మరియు సుప్రీం పైపుల డీలర్ నంద్యాలకు చెందిన శ్రీ హనుమాన్ హార్డ్‌వేర్స్ వారి సహకారంతో బనగానపల్లె పట్టణానికి చెందిన శ్రీ వాణి ట్రేడర్స్ యజమాని పైపుల బెడదల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని కేజీఆర్ కాంప్లెక్స్ నందు ప్లంబర్స్ మరియు మోటర్ మెకానిక్‌ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ సేల్స్ మేనేజర్ నరసింహ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి మంచి ఇల్లు కట్టుకోవాలని ఆశ ఉంటుందని అందు కోసం ప్రతి ఇంట్లో ఎంతో నాణ్యమైన సుప్రీం పైపులు మరియు టెక్స్‌మో మోటర్లు వాడితే మీకు జీవితాంతం ఉంటాయన్నారు. ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో బోర్లు వేయిస్తున్నారని అలాంటి వారు వెయ్యి అడుగుల లోతు వరకు బోర్లు నిర్మించిన వాటిలో నిర్మించే పైపులు నాణ్యతగా, సులభతరంగా అమర్చి ఇందుకు సుప్రీం కంపెనీ నాణ్యమైన పైపులను తయారు చేస్తుందని తెలిపారు. అలాగే ఇంటి పై నిర్మించే నీటి ట్యాంకులు కూడా ఐదు సంవత్సరాల వరకు ఏ విధంగా నష్టం జరగకుండా నీటి ట్యాంకులు తయారు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పైపుల బెడదల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్లంబర్ మిత్రులందరూ కలిసిమెలిసి ఉండాలని అలాగే షాప్ యజమానులకు మీ సహకారం ఎల్లప్పుడు ఉండాలని మీరు బాగుంటేనే మేం బాగుంటామన్నారు. ఈ సందర్భంగా మోటర్ మెకానిక్‌లు లక్ష్మయ్య, ఓబుళరెడ్డి, ఐడిసి సుబ్బారెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ప్లంబర్లకు బహుమతులు అందజేసి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్లు, మోటర్ మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

# దాల్మీల్ అమీర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**నంద్యాల హాస్పటల్,జనవరి 5,ప్రభాతవార్త:** వైయస్సార్‌సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యాక్షుడు దాల్మీల్ అమీర్‌కు ది అమెరికా యూనివర్శిటీ గ్లోబెల్ పీస్ సంస్థ వారిచే సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లుగా ఆయన తెలిపారు.దాల్మీల్ అమీర్ గత కొంత కాలంగా సామాజిక సేవాలో భాగంగా మెడికల్ క్యాంపులు, స్వయ్యంధ సంస్థలలో ఉన్న చిన్నారులకు,అనాధలకు, పేద బడుగు బలహీన వర్గాల మహిళలకు ఆర్థికంగా సామాజికంగా చేయూతను ఇస్తూ ముందుండడంతో ఇది గుర్తించిన ది అమెరికన్‌గ్లోబల్ పీస్ సంస్థ దాల్మీల్ అమీర్‌ను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్ అందజేశారు. అమీర్‌ను పలువురు అభినంధించారు.



# బుడగ జంగాలకు కుల ధృవీకరణ కల్పించాలని ఎమ్మేల్యేకు వినతి

**కోడుమూరు, జనవరి 5, ప్రభాతవార్త :** బుడగ జంగాలకు కుల ధృవీకరణ కల్పించాలని కోరుతూ ఆదివారం కోడుమూరు బుడగ జంగాల సంఘం నాయకులు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి వినతి పత్రంను అందజేశారు. ముందుగా వారు ఎమ్మెల్యేకు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బుడగ జంగాల ప్రజలంతా ఎంతో కాలం నుంచి తమ జాతికి కుల గణన లేక ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్ర బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా యూత్ అధ్యక్షులు సిరిగిరి మద్దిలేటి జంగాల గోడును ఎమ్మెల్యేకి విన్నవించారు. కోడుమూరు పట్టణంలో ఉన్న



బుడగ జంగాల వాసులకు కుల జాబితాలేక వారి స్థితిగతులను వివరించారు. రా ష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో తమ జాతులు వివిధ వృత్తులల్లో బతుకులను సాగిస్తున్నామన్నారు. అయితే తమ కులానికి ఇంత వరకు కుల ధృవకరణ లేదని, అందుకే తామంతా పాలక ప్రభుత్వాలు అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను పొంద లేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అనేక సార్లు పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బుడగ జంగాల సమస్యలను వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కోడుమూరు బుడగ జంగాల సంఘం నాయకులు ఈభూతి రంగన్న, సిరిగిరి తిమ్మప్ప, దూపం మద్దిలేటి, చిట్టిబాబు, కె. శ్రీరామ్, ప్రసాదం మద్దిలు ఉన్నారు.

# 6నుంచి 9వరకు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..ఏఐవైఎఫ్



**ఎమ్మిగనూరు క్రైం ,జనవరి 05 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 6వ తేది నుండి 9 తేది వరకు శ్రీకాకుళంలో జరుగు ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, ఉపాధ్యక్షులు రాజులు ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాకు చెందిన వారిని అక్కడ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉద్యోగం, ఉపాధి కల్పించడంలో విఫలం చెందిందన్నారు. బిజేపి అధికారంలోకి రాక ముందు ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీ మేరకు 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి స ఉందన్నారు. ఉద్యోగాలు అడిగితే బిజేపి ప్రభుత్వం పకోడిలు, బజ్జిల బండ్లు పెట్టుకోవాలని సలహ ఇవ్వడం దుర్మార్గమన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్తరా ంధ్ర, రాయలసీమ ప్రాంతాలను ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పిన హామీ నేటికి అమలు చేయలేదన్నారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలం చెందారన్నారు. సమగ్ర విభజన విధానం తీసుకురావాలని, భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజేపి అనుసరిస్తున్న మతోన్మాధ విధానంకు వ్యతిరేఖంగా పోరాటాలు చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా రాష్ట్ర మహసభల్లో తీరా ్మణం చేసి ఉద్యామాలకు కార్యచరణ సిద్దం చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జఫర్, రాజు, భాస్కర్, నరసింహులు, ప్రదీప్, జారీ తదితరులు పాల్గొన్నారు.

## బడికి భద్రత కరువు

**కొత్తపల్లె, జనవరి 5, ప్రభాతవార్తః** కొత్తపల్లె మండల శివపురం జిల్లా పరిషత్ పాఠశాలకు భద్రత కరువైంది. సెలవుదినాల్లో పాఠశాల ప్రాంగణాల్లో అకతాయిలు ప్రవేశించి కొత్తగా నిర్మించిన నూతన గదుల తాళాలు కిటికీల అద్దాలు పగలగొట్టారు. పాఠశాలకు ప్రహారి లేకపోవడంతో అకతాయిలు సెలవుదినాల్లో ప్రవేశించి పాఠశాలలోని వస్తువులను ధ్వంసం చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పాఠశాలకు భద్రత కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



## దాల్‌మిల్ అమీర్‌కు డాక్టరేట్ ప్రధానం

– ది ఆమెరికా యూనివర్శిటి గ్లోబుల్ ప్లేస్ సంస్థవారు ప్రధానం

**నంద్యాల, జనవరి 5, ప్రభాతవార్తః** నంద్యాల వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్‌కు ఆమెరికా యూనివర్శిటి గ్లోబుల్ సంస్థ వారు డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. డా.అమీర్ అనేక సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన గుర్తింపును పొందారు. ఇందులో భాగంగా మెడికల్ క్యాంపులు, స్వచ్ఛంద సంస్థలు చిన్నారులకు, అనాధలకు, వృద్ధులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తు సమాజంలో పేద బడుగు, బలహీనవర్గాల ప్రజలను మహిళలకు ఆర్థికంగా సామాజికంగా చేయూత అందిస్తు సేవాకార్యక్రమాల్లో ముందుండేవారు. వీరి విశిష్ట సేవలను గుర్తించి ది ఆమెరికన్ యూనివర్శిటి గ్లోబుల్ ప్లేస్ సంస్థ వారు నంద్యాలకు చెందిన దాల్‌మిల్ అమీర్‌ను గౌరవిస్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈసందర ్భంగా అమీర్ అన్‌లైన్‌లో మాట్లాడుతూ ఈ డాక్టరేట్ విదేశాల విశ్వవిద్యాలయం ద్వారా అందుకోవడం భారతదేశ పౌరుడిగా గర్విస్తున్నానని హార్షం వ్యక్తం చేశారు. మరెంతోమంది పేద ప్రజలకు సేవ చేసేందుకు భగవంతుడు నాకు ఈ అదృష్టాన్ని కల్పించారన్నారు. డాక్టరేట్ ప్రధానం చేసిన ది ఆమెరిక్ విశ్వవిద్యాలయ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



## విద్యుత్ చార్జీలు, విద్యుత్ అవసరాలపై అభిప్రాయసేకరణ

– ఏఈ రవీంద్ర నాయక్

**వెలుగోడు, జనవరి 5, ప్రభాతవార్తః** 2025–26 ఆర్థికసంవత ్సరానికి డిస్కంలు ప్రకటించిన వార్షిక ఆదాయం విద్యుత్ అవసరాలు విద్యుత్ చార్జీలపై ఈనెల 7, 8 తేదిల్లో విజయవాడలో జనవరి 10వ తేది కర్నూ ్నలు నుండి ఏపీఈఆర్సీ అధికారులు హైబ్రిడ్ విధానంలో ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించడం జరుగుతుందని వెలుగోడు మండల విద్యుత్ ఏఈ రవీంద్రనాయక్ తెలిపారు. కావున వినియోగదారులు నంద్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవర్ హౌస్ కాంపౌండ్‌లో జరిగే అభిప్రాయసేకరణకు పైన తెలిపిన తేదిల్లో పాల్గొని అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలపాలన్నారు. ఈ అభిప్రాయసేకరణ భౌతికహాజరుగా ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి నాలుగు గంటల వరకు విడియోకాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుపవచ్చున్నారు.



## శ్రీకుమారస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి05, ప్రబాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశస్త్ర అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహఫీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## విద్యార్థి దశ విద్యతోనే మార్పు చెందుతుంది..!

– ఎస్ఐ బాలనరసింహులు



**హొళగుంద, జనవరి 5, ప్రభాతవార్త :** ప్రతిఒక్క విద్యార్థి దశ విద్యతోనే జీవితాలు మార్పు చెందుతాయని ఎస్ఐ బాలనరసింహులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన హొళగుందలో సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో అంబేద్కర్ మరియు వరలక్ష్మి సెల్ఫ్, హెల్ప్ గ్రూపులు నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రతిఒక్కరి జీవితాలు మారుతాయని విద్య ఉంటే ఆరోగ్యంతో పాటు జీవనోపాధి దొరుకుతుందన్నారు. సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు పొందడమే కాకుండ మంచి ఉద్యోగాలను పొందుతారన్నారు. మనకు ముందుగా ప్రతీది కష్టమే కానీ ఇష్టంతో చదివి పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీజనల్ హాస్టల్ అనేవి జిల్లాలో కొద్దిగొప్ప ఉంటాయని వాటిని వలస విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక సీజనల్ హాస్టల్‌లో అన్ని వసతులు మంచిగా ఉన్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులతో టేబుల్స్ పలికించి మంచిగా విద్యార్థులు చెప్పడంతో ఆశ్చర్యానికి గురై విద్యార్థులకు నగదు బహుమతిని పంపిణీ చేశారు. అనంతరం ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస ్థ వ్యవస్థాపకులు సిహెచ్ నాగరాజు, ప్రతినిత్యం దినపత్రిక చీఫ్ బ్యూరో హెచ్ చలపతి, మండల పాత్రికేయులు నాగరాజ్‌గౌడ్, సంజయ్ కుమార్, సీనజల్ హాస్టల్ ఉపాధ్యాయులు సోహన్, దుర్గయ్యలు పాల్గొన్నారు.

## ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి బిజెపికే కేటాయించాలి

– బిజెపి మండల అధ్యక్షులు అర్పణ నరసప్ప

**ఆస్పరి, జనవరి 5, ప్రభాతవార్త :** ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఆస్పరి మండలానికి కేటాయిస్తూ బిజెపి పార్టీకే అవకాశం కల్పించాలని బిజెపి మాజీ ఎస్‌సి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు అర్పణ నరసప్ప డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఎస్‌సి జనరల్‌కు ఉమ్మడి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కేటాయించడం చాలా హార్షణీయమన్నారు. కూటమిలో భాగమైన భారతీయ జనతా పార్టీకే ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని కట్టబెట్టాలన్నారు. తను దాదాపుగా 15సం॥లుగా బిజెపి పార్టీకి సేవలు అందిస్తూ ఎస్‌సి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు చేపట్టి ఫుల్‌టైమ్‌గా ఆస్పరి ప్రజలకు సేవలు అందించానన్నారు. అలాగే బిజెపి మండల అధ్యక్షులుగా బాధ్యతలు కొనసాగిస్తూ రైతుల సమస్యలై బిజెపి పార్టీ కార్యకర్తలతో కలిసి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను పార్టీ పథకాలను ప్రజలకు ఎల్లప్పుడు చేరవేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశామని పేర్కొన్నారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి భారతీయ జనతా పార్టీ అధిష్టానాన్ని ఆయన కోరినట్లు తెలియజేశారు. నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని తాను కూడా ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కోసం రేసులో ఉన్నట్టు ఆయన తెలియజేశారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాజాబేగ్‌కు సన్మానం

– పూర్వపు విద్యార్థుల సేవాసంఘం సమీక్ష.



**వెల్దుర్తి, జనవరి5, ప్రభాతవార్త :** పూర్వపు విద్యార్థుల సేవాసంఘం సమీక్ష కార్యక్రమం స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంవత్సరాలలో వెల్దుర్తి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు కలుసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ హెచ్‌ఎంలు శంకరయ్య, బోయినపల్లి కాంతారెడ్డి, క్రిష్ణకుమార్, వావిలాల క్రిష్ణమూర్తి, మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సిఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకున్న బోయినపల్లి హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్‌ను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ ఉపాధ్యాయుడి వల్ల వెల్దుర్తి పట్టణం, వెల్దుర్తి మండలం రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగిందని వక్తలు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పూర్వపు విద్యార్థుల సంఘం కొనసాగుతుందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా ఆగస్టీన్, వైఎస్ ప్రెసిడెంట్లుగా ఖాజాబేగ్, కాంతారెడ్డి, సెక్రటరీ వెంకటరామిరెడ్డి ,జాయింట్ సెక్రటరీలుగా లక్ష్మణస్వామి, తాజ్‌బాబా, ట్రెజరర్ పెద్దఖాజాబేగ్, కార్యనిర్వాహక సభ్యులు కృష్ణఫర్, సత్యం, సురేష్‌యాదవ్, చక్రవర్తి, జనారన్, ఆరాఫత్, అల్లబకాష్, షేక్షావలిలను ఎన్నుకున్నారు. కార్యక్రమం అనంతరం అందరు కలిసి సహాంపక్తి భోజనం చేశారు.

## హైందవ శంఖారావానికి వేలాదిగా తరలిన జనం



**వెల్దుర్తి, జనవరి5, ప్రభాతవార్త**

విజయవాడ నగరంలో నిర్వహించిన హైందవ శంఖారావానికి వెల్దుర్తి మండలం నుంచి వేలాదిగా జనం తరలి వెళ్లారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అత్తులూరి క్రిష్ణకిరణ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా నాయకులు వేముల శేషు, చాటకొండ కారీ ్తక్‌లతో పాటు పలువురు నాయకులు భారీ కాన్వాయ్‌తో వందల సంఖ్యలో వాహనాలలో విజయవాడకు బయలుదేరారు. విజయవాడలో ఆదివారం జరిగిన హైందవ శంఖారావం సభలో పాల్గొన్నారు. అనంతరం క్రిష్ణకిరణ్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై హిందువులదే హక్కు ఉండాలన్నారు. అనంతరం విజయవాడ కనకదుర్గ అమ్మవారికి వారు దర్శనం చేసుకొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అత్తులూరి క్రిష్ణకిరణ్, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా నాయకులు వేముల శేషు, చాటకొండ కార్తీక్‌చంటి, మారుతి, ఐడియా శివ, పాలూరు మద్దయ్య, కేవి శేషఫణి, చిన్ని శ్రీనివాసులు, చిన్ని సుధాకర్, చిన్ని ప్రసాద్, శ్రీకాంత్, అమ్మవారిశాల శీను, వివిధ గ్రామాల ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి

**మంత్రాలయం, జనవరి 5.ప్రభాతవార్త:**

రేపు అనగా మంగళవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో జరిగే ఏఐవైఎఫ్ మండల మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ తాలుకా కార్యదర్శి ఎం.రాజు అన్నారు. ఆదివారం మంత్రాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భ:గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, దేశంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యా యన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డిఎస్‌సి పేరుతో కాలాయాపన చేస్తుందన్నారు. నిరుద్యోగభృతి ఇవ్వడం లేదని విమర్శించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సమరశీల పోరాటాలకు ఏఐవైఎఫ్ ఈ మహాసభలను ఏర్పాటు చేశామనన్నారు. కావున యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్షులు జాఫర్, రాజు, నరసింహులు, జానీ తదితరులు పాలొన్నారు.



## కోసిగి బిజేపి అధ్యక్షుడిగా గౌళ్ల వీరారెడ్డి..



**కోసిగి, జనవరి 5, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా చిర్తనకల్ గ్రామానికి చెందిన గౌళ్ల వీరారెడ్డి ఎన్నుకున్నట్లు మంత్రాలయం నియోజకవర్గ బిజేపిఇంచార్జీ నల్లగౌను విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు..బిజేపి రాష్ట్ర, జిల్లా పార్టీల ఆదేశాల మేరకు వీరారెడ్డిని ఎంపిక చేసినట్లు చెప్పారు..క్రియాశీలకసభ్యులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కోసిగి మండల బిజేపి ఎన్నికల అధికారి మేకల బంగారయ్య పర్యవేక్షణలో చిర్తనకల్‌గ్రామవాసి గౌళ్ల వీరారెడ్డిని కోసిగి మండల బిజేపి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు..ఇప్పటి నుండి వీరారెడ్డి కూటమి ప్రభుత్వంతోకలసి మండలంలో అధికారికంగా బిజేపి తరుపున కార్యక్రమాలు చేపడుతాడని బిజేపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు..

## సంఘపెద్దలకు ఘనసన్మానం



**మాధవరం(మంత్రాలయం), జనవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న సిఎస్ఐ చర్చ్‌కు గతంలో పనిచేసిన సంఘపెద్దలను సంఘం, సంఘపెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఘన ంగా సన్మానించారు. మాజీ సంఘపెద్దలైన మైత్రి జగన్నాథ్, మేకలపాలు, ఇబ్రహీంపురం హానోకు, దుళ్ళయ్య అశోక్, పప్పు ఇసా ్రకు, గిడ్డయ్య సురేష్, వాకిలి జయరాజులను సంఘకాపరి జాన్‌వెస్లీ ఆధ్యక్షతన సత్కరించారు. వీరికి దుశ్శాలువా, పూలమాలవేసి ప్రత్యే అభినందనలు తెలిపారు. రెండు సంవత ్సరాలు సంఘానికి వీరు చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా భగవంతుడు వీరికి, వీరి కుటుంబ సభ్యులకు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత సంఘపెద్దలు, సెక్రటరీ పండ్లన్న భూపతి, తలమారి తిమోతి, మేకల తిమోతి, దుళ్ళయ్య వినోద్, బండారి జగదీష్, పుట్టుగడ్డ నతానియేలు, కనెన్నప్ప, పాలరాజు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## సైన్సు ఫేయిర్‌లో మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ..

– రాష్ట్రస్థాయి సైన్సు ఫేయిర్‌కు కోసిగి మోడల్‌స్కూల విద్యార్థి ఎంపిక..

**కోసిగి, జనవరి 5, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో దాగిఉన్న విజ్ఞానాన్ని వెలికి తీసే ప్రక్రియలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రదర్శిస్తున్న సైన్సు ఫెయిర్‌నుకోసిగి బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసారు.. ఇందులో కోసిగి మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థి ప్రణయకుమార్‌రెడ్డి తానుసొంతంగా తయారు చేసిన ఆటోమెటిక్ స్ట్రీట్ లైట్ జిల్లా స్థాయి సైన్సు ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది..కాగా అక్కడ కూడా ఈవిద్యార్థి తయారు చేసిన ఈ సైన్సు పరికరం ఆటోమెటిక్ వీది లైట్ ప్రక్రియ రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డితెలిపారు..విద్యుత్ వృధా అవుతున్న ఈ సందర్భంలో విద్యుత్‌ను ఎలా ఆదా చేయాలో పాఠశాల విద్యార్థి తయారు చేసిన ఈ ఆటోమెటిక్ వీధి లైట్ విధానం ఎలా ఆదా చేయవచ్చోనని వివరించడం జరిగింది..దీంతో ఈ విధానం చూపరులకు, వచ్చిన సైన్సు జడ్జిల దృష్టిని ఆకర్షించడంతోఈ విద్యార్థి రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌కు ఎంపికైనట్లు సమీరారెడ్డి తెలిపారు..కోసిగి మోడల్‌స్కూల్‌ను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన ప్రణయ్‌కుమార్‌రెడ్డినిపాఠశాల ప్రిన్సిపల్ సమీరారెడ్డి, కెమిస్ట్రీ, ఫిజిక్సు అధ్యాపకులు మోహన్‌బాబు, సాయికుమారిలు అభినందించారు..



## విశ్వాసంలో క్రైస్తవులను మించినవారు లేరు



**52–బసాపురం(మంత్రాలయం), జనవరి 5, ప్రభాతవార్త:**

నేటి సమాజంలో విశ్వాసంగా ఉండే విషయంలో క్రైస్తవ సోదరులను మించినవారు లేరనివైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో ఉన్న లివింగ్ మినిస్ట్రీస్ చర్చ్‌లో అనేకమంది క్రైస్తవ సోదరుల సమక్షంలో తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా భీంరెడ్డికి క్రైస్తవ సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. క్రైస్తవ సోదరుల మధ్య కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. లివింగ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సామేలు అయ్యగారి సమక్షంలో అందరికి స్వీట్లు పంచారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు ఒకవ్యక్తిని ఒక్కసారి నమ్మారంటే జీవితాంతం నమ్మకంగా ఉంటారని తెలుసుకున్నానన్నారు. అనంతరం సామేలు అయ్యగారు ప్రత్యేక ప్రార్థనలు చేసి భీంరెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంఘ యౌవనస్తులు, క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సున్నానికి నోచుకోని.. నక్కలదిన్నె పాఠశాల



**రుద్రవరం, జనవరి 5, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని నక్కలదినె ్న గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల నాడు నేడు కింద ఎంపికై చివరకు పాఠశాల సున్నానికి నోచుకోలేని దుస్థితికి చేరిందని విద్యారు ్థల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల రూపురేఖలు మారే ్చందుకు గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు మంజూరు చేసింది. ఈనిధులతో పాఠశాలకు అవసరమైన చిన్న చిన్న పనులు, పెద్ద పెద్ద పనులు చేసి పాఠశాలకు త్రాగునీటి వసతి ఇలా పాఠశాలకు 8 రకాల పనులు చేయాల్సి ఉంది. పెద్ద పెద్ద సంగతి దేవుడేరుగు చిన్నపని పాఠశాల అందానికి సున్నం రంగులు వేయకుండా అధికారులునిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తరగతి గది వర్షపునీరు కారుతుందని పాత స్లా ్లబ్‌తీసివేసి కొత్తస్లాబ్ వేసి తరగతి గోడలకు సిమెంటు పూశారు. ఏడాది కాలం దాటిన కూడ ఇంతవరకు పాఠశాలకు రంగులు కాదు కదా కనీసం సున్నం కూడ వేయలేదు. దీంతో పాఠశాలకు వచే ్చ విద్యార్థులు సిమెంటు వాసనతో ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం లక్షలాది రూపాయాలు మంజూరుచేసినా నిధులు పూర్తిగవాడి పనులు మాత్రం మిగిలించారు. గ్రామానికి మంచినీటి చేసే పైపునుండి విద్యార్థులకు తాగునీటిని అందించేందుకు ఒక నీటి ట్యాంకును ఏర్పాటుచేసి దానిలోకి మంచినీటిని సరఫరా చేసి ఆ నీటిని విద్యార్థులు తాగుతున్నారు. ఆ నీటి ట్యాంకును శుభ్రం చేసేదిఎవరో తెలియక అయోమయంలో పడుతున్నామని గ్రామస్థులు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలకు సున్నాన్ని రంగులను వేయించి పాఠశాల రూపురేఖలను మార్చి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కాంట్రాక్టర్లు మాత్రమే పనులు చేయాలి - హెచ్‌ఎం మధుః పాఠశాలకు సున్నాన్ని పూసి రంగులు వేసే బాధ్యతను కాంట్రాక్టర్లుమాత్రమే వేయాలి. ఏడాది నుండి కాంట్రాక్టర్లను అడుగుతూనే ఉన్నాం అదిగో ఇదిగో వస్తున్నాం అంటున్నారే తప్ప ఇంతవరకు రాలేదు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 50వ స్వర్ణోత్సవ వేడుకలు

**: చివరి రోజు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు**
**: పలువురు ప్రముఖులు, రాజకీయాలు, ఉద్యోగులు సంబరాలు**
**: చరిత్రగా నిలిచే విదంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన విజయవంతం**



**ఆత్మకూరు, జనవరి05, ప్రభాతవార్త:**
50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చరిత్రలో నిలిచే విదంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం రెండోవ రోజు విజవంతంగా కొనసాగింది. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 50వ స్వర్ణోత్సవ వేడుకలు ఎంతో గొప్పగా నిర్వహించుకున్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ముఖ్య అతిధులుగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ఉదో ్యగులు తరలి వచ్చి చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమం నిర్వహించుకున్నారు. వివిద సంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేసే విదంగా కళాశాల ప్రిన్సిపల రఘురామాచారి విద్యార్థులతో కలసి కొలాటం చేశారు. అనంతరం కళాశాల యెక్క గొప్పతనం పూర్వ విద్యార్థులు ప్రసంగించారు. చరిత్రలో నిలిచెపోయో విదంగా ఆత్మకూరు ప్రాంతంలో 50వ స్వర్ణోత ్సవ వేడుకలను ఇతర కళాశాలకు చాటి చెప్పే విదంగా సంబరాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఉదో ్యగులు, పూర్వ విద్యార్థులు, కళాశాల అద్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు



**బనగానపల్లె, జనవరి5, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవాలయంలో ఈనెల 10వ తేది ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవస్థానం నందు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, విశ్వహిందు పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, తులసి దళాలతో అర్చనలు, అభిషేకాలు మరియు ఉత్తర ద్వారం బదులుగా ఉత్తరంలో ఉండే మెట్ల మీద ఎక్కి స్వామి వారిని దర్శనం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకాశాని ్న భక్తులు వినియోగించుకోవాలని స్వామి వారిని దర్శనం చేసుకుని స్వామి కృపకు పాత్రులుకావాలని ఆయన తెలియజేశారు.

# మూగజీవాలకు మేతగా.. కొత్తి మీర

- ధర పడిపోయిన కొత్తిమీర
- రూ.5లకు కొత్తిమీరకట్ట అమ్మకాలు జరుపుతున్న రైతులు



**గోనెగండ్ల జనవరి 5 ప్రభాతవార్త**
కొత్తిమీర ధర పడిపోయింది.దీంతో వ్యాపారులు కొత్తిమీర ను కోనేందుకు ముందుకు రావడం లేదు.పంటను సాగు చేసిన రైతులు చేసేంది లేక పంట అదును దాటడంతో మూగజీవాలకు మేతగా వదులుతున్నారు.గోనెగండ్లలోని రంగస్వామి,మలాంగ్ అనే రైతులు తాము సాగు చేసిన కొత్తిమీరను ఆదివారం మూగజీవాలకు మేతగా వదిలారు.మండల వ్యాప్తంగా దాదాపు 500ఎకరాల్లో కొత్తిమీరను సాగు చేశారు.మలాంగ్,రంగస్వామి అనే రైతులు ఎకరంలో కొత్తిమీరకు రూ.50వేల, నుంచి 80వేలు పెట్టుబడి పెట్టి పంటను సాగు చేశారు.అయితే ధర లేక పోవడంతో వ్యాపారులు రాలేదు.దీంతో కొత్తి మీర రైతులు గ్రామంలో గంపలో కొత్తిమీర కట్టలు పెట్టుకొని రూ.5లకు ఒక కట్ట అమ్మకాలు జరుపుకుంటున్నారు. అయితే పంటసాగు చేసి 40 రోజులు ముగియడంతో ఇక చేసేది లేక మూగజీవాలకు వదిలివస్తున్నారు. కొత్తి మీర రైతులను ప్రభుత్వం అదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి05, ప్రభాతవార్త**
లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## శ్రీ షేక్షావలి,షాషావలి దర్గాల అభివృద్ధికి కృషి చేస్తా

- శిరుగుప్ప ఎమ్మెల్యే బిఎం నాగరాజు



**ఆలూరు, జనవరి 5, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి శ్రీ షేక్షావలి,షాషావలి దర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని కర్ణాటక రాష్ట్రం శిరుగుప్ప ఎమ్మెల్యే బిఎం నాగరాజు అన్నారు. ఆదివారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో వెలసిన శ్రీ షేక్షావలి,షాషావలి దర్గాలను ఆయన సందర్శించి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లార్తి గ్రామంలోని తెదేపా యువ నాయకులు బీరప్ప గారి శంకర్,మహేష్, తిక్కయ్య,మల్లేష్, గాదిలింగప్ప, చంద్ర,కొళ్లప్పలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎం నాగరాజు మాట్లాడుతూ హిందూ,ముస్లింలకు ప్రతీకగా నిలిచిన,ఎంతో మహిమానిత్వం కలిగిన శ్రీ షేక్షావలి,షాషావలి దర్గాలను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేతో పాటు శిరుగుప్ప నాయకులు కరిబసప్ప, బిజిఆర్ మంజునాథ్‌రెడ్డి,తిమ్మప్ప నాయక్,ఉమేష్‌గౌడ్,దస్తగిరిసాబ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుంగుహలను సందర్శించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**కొలిమిగుండ్ల, జనవరి5, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుంగుహలను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం సందర్శించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాను గుహల మేనేజర్ అమర్‌నాథ్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన బెలుంగుహల్లో సహజ సిద్దంగా ఏర్పడిన పాతళగంగా, సప్తస్వరాలు, మాయమందిరం, ఊడలమర్రి, కోటిలింగాలు, సన్యాసి పాను ్ప మొదలగు ప్రదేశాలను ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాకు చూపించారు. బెలుంగుహలు ఎలా ఏర్పడింది, వాటి ప్రత్యేకత గురించి ఎస్పీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా మాట్లాడుతూ బెలుంగుహలు చాలా అద్భుతంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

# వార్షిక ఆదాయం విద్యుత్ చార్జీల పై రేపు ప్రజాభిప్రాయ సేకరణ



**బనగానపల్లె, జనవరి5, ప్రభాతవార్త:**
2025-2026 ఆర్థిక సంవత్సరానికి డిస్కం ప్రతిపాదించిన వార్షిక ఆదాయం, అవసరాలు, విద్యుత్ చార్జీల పై ఈనెల 7, 8వ తేదిల్లో విజయవాడ నుండి ఈనెల 10వ తేదిన కర్నూలు నుండి ఏపీఈఆర్సీ అధికారులు హైబ్రిడ్ విధానంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు డోన్ ఈఈఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈఈఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు డోన్ ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం నందు పైన తెలిపిన తేదిల్లో హాజరై అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలపాలని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఉదయం 10.30 గంటల నుండి 1గంట వరకు వ్యక్తిగతంగా హాజరుకావాలని, మధ్యాహ్నం 2గంటల నుండి 4.30గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేవచ్చని ఈఈఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఆర్జీల స్వీకరణ



**కర్నూలు మున్సిపల్, జనవరి 5, ప్రభాతవార్తః**
నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. నగర ప్రజలు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నివిభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## వైసిపి నుండి టిడిపిలోకి చేరిక



**పెద్దకడుబూరు, జనవరి 5, ప్రభాతవార్త**
మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి చెందిన ఐదు వైసిపి కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలోకి ఆదివారం రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి సమక్షంలో చేరారు. గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు ఉరుకుందు, ఈరన్న, రామలింగ, వీరేష్, ముల్లాభాషలు టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. టిడిపిలో చేరిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని రమాకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డిమేకల టిడిపి నాయకులు నరసింహారెడ్డి, అయ్యప్ప, పెద్దకడుబూరు టిడిపి నాయకులు మీసేవా ఆంజనేయులు, తలారి అంజి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి05, ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు ఆదివారంనాడు హైదరబాద్ వాస్తవ్యులు కె.రవినాగ్ అనుదాత రూ.1,00,116/-ల విరాళమును ఏఈఓ స్వాములుకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.



## సత్ ప్రవర్తన కలిగి సమాజంలో మంచి పౌరులుగా జీవించండి

: నేర ప్రవృత్తికి స్వప్తి పలకాలని కౌల్సింగ్



**నంద్యాల, జనవరి 5, ప్రభాతవార్తప్రతినిధి**
నేరలు మాని సత్ ప్రవర్తనతో సమాజములో మంచి జీవించాలని రౌడీషీటర్లకు పోలీసులుయ కౌల్సింగ్ ఇచ్చారు.జిల్లా యస్‌పి అది రాజ్ సింగ్‌రాణా అదేశాలమేరకు జిల్లాలో నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా పోలీసులు అదికారులు వారి పోలీసు స్టేషన్‌ల పరిదిలో నివసిస్తున్న రౌడీ షీటరలకు నేరచరిత్ర గల వారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు సత ప్రవర్తనతో జీవించాలని కౌల్సింగ్ ఇచ్చారు. నేరప్రవృత్తికి స్వప్తి చెప్పి మంచి పౌరులుగా జీవించాలని కౌల్సింగ్ ఇర్వహించారు. అరనంతరము ప్రస్తుతం వారు జీవిస్తున్న విదానం జీవనోపాదికి చేస్తున్న వృత్తులపై అరా తీశారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని పోలీసులు మాటలు వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టం ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కర్నూల్ హెల్త్ క్లబ్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం

: డాక్టర్ చంద్రశేఖర్ కార్డియాలజిస్



**కర్నూల్ హాస్పిటల్ జనవరి 5 ప్రభాతవార్త :**
ఈరోజు కర్నూలు నగరంలోని ఏ క్యాంపులో గల 5 1 20 25 ఆదివారం రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు కర్నూల్ ఆర్ట్ ఫౌండేషన్ నందు డాక్టర్ చంద్రశేఖర్ కార్డియాలజిస్ట్ మరియు డాక్టర్ రాజ్ కుమార్ పీజీ శ్రీకాంత్ వీరి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా జరిగింది సుమారు 100 నుంచి 150 మధ్యలో మహిళలు వచ్చి బిపి షుగరు మరియు ఈసీజీ చెక్ అప్ చేయించుకొని వారి ఆరోగ్యం పరిస్థితి ఎలా ఉందో తెలుసుకొని వాళ్ల పరిస్థితికి తగినట్టుగా మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది ఉదయం అల్పాహారం కూడా వీరికి సిద్ధం చేశారు పరీక్షల నిమిత్తం వచ్చిన వారికి అన్ని రకాల పరీక్షలకు చేసి వారికి సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది ఇందుకు సంబంధించి డాక్టర్ చంద్రశేఖర్ ఇలాంటి కార్యక్రమాలకు హార్ట్ ఫౌండేషన్ వారు ముందుండి అన్ని విధాల పేద ప్రజలకు సహకరిస్తారని వారి ఆరోగ్యం కొరకు ఇట్లాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎన్నో చేస్తామని ఈ ఉచిత క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఉచిత క్యాంపులో డాక్టర్ భానుమూర్తి డాక్టర్ రాజకుమార్ శ్రీకాంత్ హార్ట్ ఫౌండేషన్ కమిటీ మెంబర్స్ ఈసీజీ టెక్నీషియన్లు పాల్గొనడం జరిగింది

## కరెన్సీ నోట్ల సేకరణలో యువత ఉత్సాహం

**: 37 ప్రపంచ దేశాల కరెన్సీ నోట్లు, నాణెలు సేకరణ**
**: ఆత్మకూరు పట్టణానికి చెందిన కొలిమి షేక్.అజిష్**

**ఆత్మకూరు, జనవరి05, ప్రభాతవార్త:**
ప్రపంచ కరెన్సీ నోట్లు, నాణెలను సేకరించడంలో యువత ఉత్సహంగా ముందుకు వెళ్తున్నారు. 37 ప్రపంచ దేశాల కరెన్సీ నోట్లు, నాణెలు సేకరణచేసి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారు. ఆత్మకూరు పట్టణానికి చెందని కొలిమి షేక్.అజిష్ అనే మైనార్టీ యువకుడు ఇంటర్ చదువు పూర్తి చేసుకోని గత 15 సంవత్సరాల నుంచి కరెన్సీ నోట్లు, నాణెలను సేకరణలో ముందుకు వెళ్తున్నారు. ప్రస్తుతం కొలిమి అజిష్ తన జీవితం ఓ బట్టలషాఫ్ వ్యాపారి దగ్గర గుమస్తాగా పనిచేస్తున్నారు. గత కొంత కాలం నుంచి ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ప్రపంచ దేశాల నుంచి విదేశి కరెన్సీ నోట్లు, నాణెలను సేకరిస్తున్నారు. అమెరికా, సౌది, కువైట్, చైనా, జపాన్, హంగాక్, ఉ క్రెన్ దేశాలతో పాటు భారతదేశంలో 1904 సంవత్సరం నుంచి విడుదలైన నాణెలు, నోట్లు సేకరించి తన దగ్గర భద్ర పర్చుకున్నారు. ప్రస్తుతం టెక్నాలజా మారుతున్న నేపధ్యంలో ఐదు సంవత్సరాలు పది సంత్సరాలకు ఒక్కసారి వస్తున్న నోట్లను గుర్తు తెచ్చుకునే విదంగా జ్ఞాపకాలను అలాగే దగ్గరగా ఉంచుకుంటున్నారు. హైద్రబాద్ నవాబు పరిపాలనలో కొనసాగిన వెండి నాణెలు, రాగి నాణెలను సేరించుకోని దాదాపు 120 సంవత్సరాల కరెన్సీ నోట్లు నాణెలను దగ్గర ఉంచుకున్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఏదో ఒకటి సాదించుకోవాలని అనుకుంటారు. అయితే ఎలాంటి ఆశ లేకపోయిన తాను అనుకున్న విజయం సాదించుకోవాలనే లక్ష ్య ఆశయంతో కుటుంబానికి అండగా ఉంటూ ప్రపంచాలకు చాటి చెప్పే విదంగా 37 దేశాల కరెన్సీ నోట్లను సాధించిన చరిత్ర కొలిమి షేక్.అజిష్‌కు దక్కిందని చెప్పవచ ్చ.







## రేషన్ డీలర్ల రాత పరీక్ష పరిశీలించిన సబ్ కలెక్టర్

**ఆదోని, జనవరి 5, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన రేషన్ డీలర్ల రాత పరీక్షను ఆదివారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. రాతపరీక్ష ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.



## మల్లెపల్లి తెదేపాలో వర్గ విభేదాలు

- ఉపాధి హామీ పనుల విషయంలో పరస్పర దాడులు జరిగినట్లు సమాచారం..

**వెల్దుర్తి, జనవరి5, ప్రభాతవార్త :**
మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన మల్లెపల్లి గ్రామంలో శనివారం రాత్రి తెదేపాలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి.ఒకే పార్టీకి చెందిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.ఉపాధి హామీ పనుల విషయంలో పరస్పర దాడులు జరిగినట్లు సమాచారం.దుర్గనాయుడు,శేఖర్‌గౌడ్‌లు దాడులకు దిగారు.ఈ దాడులకు సంబంధించి వెల్దుర్తి ఎస్సై అశోక్ పరస్పర ఫిర్యాదుల మేరకు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు.దుర్గా నాయుడు ఫిర్యాదు మేరకు శేఖర్‌గౌడ్‌తో పాటు మరో నలుగురిపై,శేఖర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు దుర్గానాయుడుతో పాటు మరో 5 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.గ్రామంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు పర్యవేక్షణలో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.